బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

• వేములవాడ బీజేపీ అభ్యర్థి చెన్నమనేని వికాస్‌రావు



మాట్లాడుతున్న చెన్నమనేని వికాస్‌రావు



రాజారాం తండాలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

చందుర్తి(వేములవాడ): నియోజకవర్గ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తానని వేములవాడ బీజేపీ అభ్యర్థి చెన్నమనేని వికాస్‌రావు అన్నారు. మండలంలోని అనంతపల్లి, నర్సింగాపూర్, ఆశిరెడ్డిపల్లె, తిమ్మాపూర్, రామన్నపేట గ్రామాల్లో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి పనుల్లో సగానికిపైగా కేంద్ర ప్రభుత్వ నిధులేనన్నారు. కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్, అసెంబ్లీ నియోజక కన్వీనర్ మార్త సత్తయ్య , పార్టీ మండల అధ్యక్షుడు రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లో వచ్చానని బీజేపీ అభ్యర్థి చెన్నమనేని వికాస్‌రావు అన్నారు. మండలంలోని కనగర్తి, నిజామాబాద్, వెంకట్రావుపేట, కొండాపూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కొన్నేళ్లుగా స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేస్తున్నామన్నారు. మండలాభివృద్ధికి కృషిచేస్తానన్నారు. సర్పంచ్ అనుపాటి భారతి, జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు, నాయకులు బెంద్రం శ్రీనివాస్‌రెడ్డి, రావులపెల్లి గంగారెడ్డి, పోగుల లచ్చిరెడ్డి, నాయిని రాంరెడ్డి, బాలకిషన్, శ్రీనివాస్‌రెడ్డి, మ్యాకల భూమయ్య, మిర్యాల్‌కార్ బాలాజీ, తిరుపతిగౌడ్, రవీందర్‌రావు, పురుషోత్తం రావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా బీజేపీ నాయకుల ప్రచారం

కథలాపూర్: మండలంలోని పెగ్గెర్ల, భూషణరావుపేట, రాజారాం తండా గ్రామాల్లో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెన్నమనేని వికాస్‌రావుకు మద్దతుగా నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఓటర్లకు ఎన్నికల మేనిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా, మండల నాయకులు ఎద్మల వినోద్‌రెడ్డి, గాంధారి శ్రీనివాస్, పల్లె గంగాధర్, మల్యాల మారుతి, కాసోజి ప్రతాప్, వెంకటేశ్, ప్రేమ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగంపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సత్యనారాయణ

ఎల్లారెడ్డిపేట: ప్రతిఒక్కరూ రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ అన్నారు. శనివారం ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజ్యాంగం, న్యాయ దినోత్సవం నిర్వహించారు. రాజ్యాంగంలో పౌరులకు కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓబులాపూర్ ప్రభుత్వ పాఠశాలలో..

తంగళ్లపల్లి(సిరిసిల్ల): మండలంలోని ఓబులాపూర్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన కల్పించారు. రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుండెల్లి రవీందర్, పలుమారు తిరుపతి, గాజంగి కీర్తి, గట్టు శ్రీకాంత్, భీమనాతిని శ్రీలత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కోనరావుపేట: మండలంలోని కొలనూర్‌లో శనివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మార్గదర్శి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిరిసిల్లలోని లులు హాస్పిటల్ వైద్యుడు సతీశ్‌కుమార్, అక్షయ దంత వైద్యశాల వైద్యురాలు గీత, శ్రీవర్ష కంటి దవాఖానా వైద్యులు అనిల్‌కుమార్ విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కరస్పాండెంట్ మండల చిరంజీవి, ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. 18 ఏళ్లలోపు బాలబాలికలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య సమస్యలున్నవారికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ భూమేశ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గీత కార్మికుల సంక్షేమానికి కృషి



చల్మెడ లక్ష్మీ నర్సింహారావును సన్మానిస్తున్న గౌడసంఘం నాయకులు

• బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహారావు

కోనరావుపేట: గీత కార్మికుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు అన్నారు. మల్కపేటలో ఏర్పాటు చేసిన గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేతి వృత్తుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. సీఎం కేసీఆర్ హయాంలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, ఎంపీపీ చంద్రయ్య, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మ ల్యాల దేవయ్య, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఇంటింటా ప్రచారం

మండలం శివంగాలపల్లి, పల్లిమక్త గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. నాగారంలో మాజీ మావోయిస్ట్ నేరెళ్ల జ్యోతి ఎన్నికల ప్రచారం చేపట్టారు. నిర్వహించారు.

వేములవాడలో చల్మెడ సతీమణి..

వేములవాడ: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వేములవాడ పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహారావు సతీమణి సునీల శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలని బొట్టుపెట్టి ఓట్లు అభ్యర్థించారు.

మేడిపల్లిలో తుల ఉమ..

మేడిపల్లి : మండల కేంద్రంలో వేములవాడ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహా రావుకు మద్దతుగా తుల ఉమ ఇంటింటి ప్రచా రం నిర్వహించారు. శనివారం వెంకట్రావుపేట, రాగోజీపేట. ఓడ్యాడ్, కమ్మరిపేట, భీమారం, ఈదుల లింగంపేట, కొండాపూర్ తోపాటు పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో అంగడి ఆనంద్, శ్రీ పాల్ రెడ్డి, తన్నీరు శ్రీనివాస్ రావు, కడతల వెంకటేశ్, బూస రాకేశ్, ఉదిగిరి ఆదిరెడ్డి, నాంపెల్లి నర్స య్య, ఉరుమట్ల చిన్న రాజం, మంతెన రాజేందర్, సూర మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

కమ్మరిపేట , భీమారం గ్రామాలకు చెందిన పలువురు యువకులు చల్మెడ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. దాసరి నాగరాజు, కొటగిరి రాజశేఖర్, పరమేశ్వర్ రావు, తదితరులున్నారు.



మేడిపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న తుల ఉమ

నియంత పాలనకు చరమగీతం పాడుదాం



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కేకే మహేందర్ రెడ్డి

• కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట: బీఆర్‌ఎస్ నియంత పాలనకు ప్రజలు చరమగీతం పాడతారని కాంగ్రెస్ సిరిసిల్ల అభ్యర్థి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అక్కపల్లి, కిష్టునాయక్ తండా, కిషన్‌దాస్‌పేటలో బీఆర్‌ఎస్, బీజేపీ నుంచి పలువురు కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆ హ్వానించారు. పదేళ్ల కేసీఆర్ పాలనతో సామాన్యులు, ఎస్సీ, ఎస్టీలు, బీసీ, మైనార్టీ వర్గాలు అణచివేత కు గురయ్యారన్నారు. సామాన్యులకు, పార్టీ కార్యకర్తలకు కేటీఆర్ అందుబాటులో లేకుండా పోయారన్నారు. ఓటమి భయంతో ఇప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానంటూ మొసలి కన్నీరు కారుస్తున్న కేటీఆర్‌ను ఓడించాలన్నారు. కిష్టునా యక్ తండా, కిషన్‌దాస్‌పేటలో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. పలు కుల సంఘాలు మహేందర్‌రెడ్డికి మద్దతు ఇస్తున్నామని తీర్మానించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొ మ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు, లింగం, బాబు, అంజాగౌడ్, రాంరెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, వెంకటి, నాగరాజు, శంకర్, ఎల్లం, నర్సయ్య, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

వీర్నపల్లి : మండలంలోని భూక్య తండాలో 30 మంది తండా యువకులు కాంగ్రెస్‌లో చేరారు. మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా



ఎల్లారెడ్డిపేటలో ర్యాలీలో పాల్గొన్న రాణి రుద్రమ

• బీజేపీ అభ్యర్థి రాణి రుద్రమ

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): నియోజకవర్గాన్ని కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తానని తనను ఆశీర్వదించాలని బీజేపీ సిరిసిల్ల అభ్యర్థి రుద్రమదేవి అన్నారు. మండలకేంద్రంలో శనివారం రోడ్ షో నిర్వహించారు. కేంద్రం నిధులతోనే నిధులతోనే నియోజకవర్గం అభివృద్ధి జరిగిందన్నారు. మంత్రి కేటీఆర్ దత్తత తీసుకున్న గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. మోదీ ప్రవేశపెట్టిన పథకాలే తన గెలుపునకు కృషి చేస్తాయన్నారు. జిల్లా ఇన్‌చార్జి మోహన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతి రెడ్డి, బుగ్గారెడ్డి, లక్ష్మారెడ్డి, సత్యం రెడ్డి, సాయిలు, మహేందర్, సంతోష్, సాయి, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలకేంద్రంతో పాటు కంచర్ల, రంగంపేట, గర్జనపల్లి గ్రామాల్లో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాణి రుద్రమ రెడ్డి ప్రచారం నిర్వహించారు. మండలం ఏర్పడి ఎనిమిదేళ్లు గడుస్తున్నా ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు.

ముస్తాబాద్: బీజేపీ అభ్యర్థి రుద్రమదేవిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆపార్టీ నాయకులు ముస్తాబాద్, కొండాపూర్, గూడెం, ఆవునూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. బీజేపీ శక్తి కేంద్ర ఇన్‌చార్జి చిగురు వెంకన్న, శ్రీనివాస్‌రావు, సంతోష్‌రెడ్డి, క్రాంతి, మహేందర్, నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

'విద్యానికేతన్' లో ఫ్రూట్స్ ఫెస్ట్



కూరగాయలు, పండ్లతో చిన్నారుల ప్రదర్శన

సిరిసిల్లటౌన్: సిరిసిల్ల అశోక్‌నగర్‌లోని వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో చేపట్టిన 'ఫ్రూట్స్ అండ్ వెజిటేబుల్స్ ఫెస్ట్' కార్యక్రమం చూపరులను శనివారం అదుర్స్ అనిపించింది. జంక్ ఫుడ్ వల్ల కలిగే అనర్థాలను పిల్లలకు తెలిసేలా కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు తమ జిజ్ఞాసతో కూరగాయలు, పండ్లను వినాయకుడు, తాబేలు, టామ్ అండ్ జెర్రీ తదితర ఆకృతులు ఆకట్టుకున్నాయి. పండ్లు, కూరగాయల ప్రాముఖ్యతను తెలుపుతూ..చార్ట్‌లను ప్రదర్శించారు. కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ బుచ్చారావు, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నాది గ్యారంటీ

• కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ



తిమ్మాపూర్: అభివాదం చేస్తున్న కవ్వంపల్లి

తిమ్మాపూర్: తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని, మానకొండూరు నియోజకవర్గ అభివృద్ధి నాదేనని కాంగ్రెస్ మానకొండూర్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తిమ్మాపూర్, మన్నెంపల్లి గ్రామాల్లో శనివారం ప్రచారం నిర్వహించారు. గ్రామాలకు వచ్చిన కవ్వంపల్లికి పార్టీ శ్రేణులు, మహిళలు డప్పుచప్పుళ్లు, మంగళ హారతులతో స్వాగతం పలికారు. దొరల పాలన పోవాలంటే కాంగ్రెస్‌కు ఓటెయ్యాలని కోరారు. పదేళ్ల గడీల పాలనను అంతం చేసి ఇందిరమ్మ రాజ్యం తీసుకురావడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం కావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. ఈసారి ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి పట్టం కడుతున్నారని, రోజురోజుకు కాంగ్రెస్‌కు మద్దతు పెరుగుతోందన్నారు. అధికారంలోకి వచ్చాక అమలు చేసే ఆరు గ్యారంటీలను వివరించారు. బీఆర్‌ఎస్ వైఫల్యాలను ఎండగట్టారు. పదేళ్ల అధికారంలో ఉన్నా బీఆర్‌ఎస్ పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వలేదన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయలేదని తెలిపారు. నిరుద్యోగుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే కారణమని పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాము, పోలు రమేశ్, ఎస్‌ఎల్‌గౌడ్, నర్సింహారెడ్డి, రంగారావు, గంకిడి లక్ష్మారెడ్డి, సురేందర్‌రావు, రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి(సిరిసిల్ల): కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రెండేళ్లుగా రూ.500కు గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.400కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. రేపాక, సోమారంపేట, వెంట్రావుపల్లె, గొల్లపల్లి, చింతలకుంటపల్లె, జంగంరెడ్డిపల్లెలో ప్రచారం నిర్వహించారు. ఇల్లంతకుంట ఎంపీపీ వూట్కూరి వెంకటరమణరెడ్డి, మాజీ ఎంపీపీ గుడిసె అయిలయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కవ్వంపల్లిని సత్కరిస్తున్న నాయకులు

శంకరపట్నం: తాడికల్ సింగిల్‌విండో చైర్మన్ కేతిరి మధుకర్‌రెడ్డి తన అనుచరులతో శనివారం కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. సత్యనారాయణ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అధికారంలోకి రాగానే రూ.2లక్షల రుణమాఫీ

• కాంగ్రెస్ చొప్పదండి అభ్యర్థి మేడిపల్లి సత్యం



దేశరాజ్‌పల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న మేడిపల్లి సత్యం

రామడుగు: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ చొప్పదండి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మేడిపల్లి సత్యం అన్నారు. దేశరాజ్‌పల్లి, మోతె, రుద్రారం, రంగసాయిపల్లి, లక్ష్మీపూర్, వెంకట్రావుపల్లి, గుండి, రాంచంద్రాపూర్, చిప్పకుర్తి, శ్రీరాములపల్లి, తిర్మలాపూర్, రామడుగు, కొక్కెరకుంట, వన్నారం గ్రామాల్లో శనివారం విస్తృతంగా ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. మహాలక్ష్మీ, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం, చేయూత లాంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని వివరించారు. ఒక్కసారి అవకాశమిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పారు. చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అవినీతి, అక్రమాలకు కేరాఫ్‌గా నిలిచారని ఆరోపించారు. మాజీ ఎంపీపీ వీర్ల నర్సింగరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పుల అంజనీప్రసాద్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న, నాయకులు కోల రమేశ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీ

చొప్పదండి: కాట్నపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ కట్టెకోల తార, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ కట్టెకోల లక్ష్మణ్, టీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు భక్తు కుమార్, బండారి స్వామి శనివారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారి వెంట మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పురం రాజేశం, మునిగాల చందు తదితరులున్నారు.

బోయినపల్లి: మండలంలోని దేశాయిపల్లి, తడగొండ, మల్కాపూర్ తదితర గ్రామాల్లో చొప్పదండి కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యంకు మద్దతుగా శనివారం కాంగ్రెస్ మండల నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలపై వివరించారు. ప్రచారంలో ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్, బోయిని ఎల్లేశ్, నిమ్మ వినోద్‌రెడ్డి, భరత్‌రెడ్డి, పెండ్యాల శ్రీనివాస రెడ్డి, నిమ్మ వెంకటరమణారెడ్డి శ్రీధర్, భాస్కర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ. నజీర్ తదితరులు పాల్గొన్నారు.



మేడిపల్లి సత్యంతో ఎంపీటీసీ తార

కల్యాణం.. కమనీయం



ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): మండలకేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం స్వామివారి కల్యాణ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామ పురవీధుల గుండా గరుఢ వాహనంపై ఉత్సవ విగ్రహాలను ఉంచి ఎదుర్కొళ్లు నిర్వహించారు. అనంతరం అంగడి బజారులో వేద పండితులు కల్యాణ వేడుకలు జరిపారు. సాయంత్రం అశ్వ వాహనంపై స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. మహిళలు పెద్దసంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ప్రముఖ వైద్యుడు సత్యనారాయణ స్వామి అన్నదానం చేశారు. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పందిర్ల నాగరాణి, ఎలగందుల అనసూయ, ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం జితేందర్, వైస్ చైర్మన్ గంట వెంకటేశ్ గౌడ్, వేద పండితులు నవీన్ చారి, గోపాల్ చారి శ్రీనివాస చారి, పలు గ్రామాలకు చెందిన సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.







వేములవాడకు తరలిన కాంగ్రెస్ నాయకులు

కోనరావుపేట: వేములవాడ పట్టణంలో నిర్వహించిన ఏఐసీసీ అధినేత రాహుల్‌గాంధీ సమావేశానికి మండలంలోని అన్నిగ్రామాల నుంచి శనివారం నాయకులు తరలివెళ్లారు. యూత్ కాంగ్రెస్ నాయకులు రాస రవీందర్‌రెడ్డి, అనిల్‌యాదవ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ సమావేశానికి తరలివెళ్లారు.